సాక్షి
ఏలూరు
శనివారం । 22 । జూలై । 2023



మహిళలకు సొమ్ము చెల్లింపు

బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్‌లు స్వాహా చేసిన స్వయం సహాయక సంఘాల సొమ్మును తిరిగి చెల్లిస్తామని బ్యాంకు ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. IIలో ▸



ట్రాక్టర్ కింద పడి..

మొగల్తూరు మండలం పడమటిపాలేనికి చెందిన యువకుడు ఇటుక ట్రాక్టర్ మీద నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మరణించాడు. IIలో ▸



వైఎస్సార్‌సీపీలో చేరికలు

తిరుమలదేవిపేట గ్రామానికి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి ఎమ్మెల్యే బాలరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. IIలో ▸

ముంచెత్తి నది

- కొనసాగుతున్న గోదావరి వరద ఉధృతి
- ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు
- పోలవరం నుంచి 7.75 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు
- కనకాయలంకలో నీటమునిగిన కాజ్‌వే
- వేలేరుపాడు మండలంలో 20 గ్రామాలకు రాకపోకలు బంద్
- పునరావాస కేంద్రాల ఏర్పాటు



కుక్కునూరు: వరద పరిస్థితిని పరిశీలిస్తున్న డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్



వేలేరుపాడు: నార్లవరంలో వరదను పరిశీలిస్తున్న జేసీ లావణ్యవేణి, అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్



వేలేరుపాడు: వరద భయంతో సామాన్లు తరలిస్తున్న వేలేరుపాడు వాసులు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: గోదావరి వరద ఉధృతి కొనసాగుతోంది. ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు మండలంలో 20 గ్రామాలు, కుక్కునూరు మండలంలో ఒక గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అలాగే పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావిత ప్రాంతాల్లో వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో పలు ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. మరోవైపు పోలవరం ప్రాజెక్టుకు వరద నీటి ఉధృతి శుక్రవారం కూడా కొనసాగింది. ప్రాజెక్టు నుంచి దిగువకు 7.75 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

మరింత కొనసాగే అవకాశం

గోదావరి వరద ఉధృతి కొనసాగింది. భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం, అలాగే తొమ్మిది లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ముంపు ప్రభావిత గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. శని, ఆదివారాల్లో కూడా వరద ఉధృతి కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టుకు వరద నీటి తీవ్రత పెరుగుతూ ఉంది. గురువారం ప్రాజెక్టు నుంచి 6,33,480 క్యూసెక్కుల నీరు విడుదల చేయగా శుక్రవారం సాయంత్రం 6 గంటలకు స్పిల్‌వే 32.500 మీటర్ల నుంచి 45 గేట్లు ఎత్తి దిగువకు 7,75,079 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లాలోని యలమంచిలి మండలం కనకాయలంక కాజ్‌వే మీదకు వరద నీరు చేరింది.

ముంపు ప్రాంతాల్లో అధికారుల పర్యటన

వరద ప్రభావానికి గురైన వేలేరుపాడు మండలంలో ఏలూరు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఎస్పీ మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి క్షేత్రస్థాయిలో పర్యటించారు. వేలేరుపాడు, కుక్కనూరు మండలాల్లో 22 గ్రామాలకు వరద ప్రమాదం ఉంటుందని అంచనా వేసి ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే మూడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను తరలించారు. అలాగే రెండు మండలాల్లోని 22 గ్రామాల్లో ఉన్న 42 తాగు నీటి ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేసి రక్షిత తాగునీరు అందించేలా జిల్లా పంచాయతీ అధికారి చర్యలు తీసుకున్నారు. మరోవైపు వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట, నార్లవరం గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో ఐదు పడవలను ప్రత్యేకంగా రాకపోకల కోసం ఏర్పాటు చేశారు. అలాగే పునరావాస కేంద్రాల వద్ద తొమ్మిది చేతిపంపులు ఏర్పాటు చేశారు. అలాగే ప్రజలకు రేషన్ సరుకులు అందించారు. 21 రోజులకు సరిపడా మందులతో పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. రెండు మండలాల్లో ఇప్పటికే ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, బోట్లు, గజ ఈతగాళ్లను అధికారులు సిద్ధం చేశారు.



వేలేరుపాడు: ఎద్దెలవాగు వంతెన వద్ద పడవలో దాటుతున్న గిరిజనులు

జలదిగ్బంధంలోనే 20 గ్రామాలు

వేలేరుపాడు: మండలంలో గోదావరి వరద ప్రవాహం తగ్గలేదు. రెండో రోజు కూడా వేలేరుపాడు నుంచి కొయిదా వెళ్లే దారిలో ఎద్దెలవాగు వంతెన నీట మునిగే ఉంది. దీంతో దిగువన ఉన్న 19 గిరిజన గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. దిగువ ప్రాంతంలోని కొయిదా, కట్కూరు, కాచారం, తాళ్లగొంది, పూసుగొంది, చిట్టంరెడ్డిపాలెం, ఎడవల్లి, బుర్రెడ్డిగూడెం, టేకూరు, సిద్దారం, కుంకుడు కొయ్యలపాకలు, మరో ఏడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎద్దెలవాగు వద్ద నాటు పడవపై ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వేలేరుపాడు నుంచి రుద్రమకోట రహదారిలో నడిగడ్డలు ప్రాంతంలో రోడ్డు, వేలేరుపాడు నుంచి కన్నాయిగుట్ట వెళ్లే రోడ్డులో మేళ్లవాగు, కన్నాయిగుట్ట నుంచి పాతనార్లవరం, జీలుగుచెరువు వద్ద రోడ్డు నీట మునిగాయి. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఐదు నాటు పడవలను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి, అస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఝాన్సీ, వేలేరుపాడు తహసీల్దార్ రమేష్ శుక్రవారం సాయంత్రం పర్యటించారు. పశువులను కూడా రక్షించేందుకు చర్యలు తీసుకున్నామని, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వాటికి మేత, అవసరమైన మందులు అందించాలని పశుసంవర్ధక శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి ఆదేశించారు.

ఐటీడీఏలో కంట్రోల్‌రూమ్

బుట్టాయగూడెం: వరదలకు సంబంధించి సమాచారం తెలిపేందుకు కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఐటీడీఏ పీఓ జీవీవీ సత్యనారాయణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ నంబర్ 08821-232221కు కాల్ చేసి ప్రజలు సమాచారాన్ని తెలపాలని కోరారు.

వీడని ముంపు

కుక్కునూరు: మండలంలోని పలు రహదారులు ముంపులోనే ఉన్నాయి. మండలంలోని గుండేటి వాగు వంతెన, ముత్యాలంపాడు, యర్రబోర్లు మధ్య రోడ్డు వరద నీటిలోనే ఉన్నాయి. శుక్రవారం ఉదయం మొదటి ప్రమాద హెచ్చరికను దాటి వరద ప్రవాహం పెరగడంతో కుకునూరు మండల కేంద్రంలోని చేలు నీట మునిగాయి. ముత్యాలంపాడు, వింజరం ప్రాంతంలో సైతం పంట చేలు ముంపు బారిన పడ్డాయి. పాములేరు, కిన్నెరసాని వాగుల్లోకి వరద నీరు చేరి వేలేరు నుంచి సీతారామనగరం వెళ్లే రహదారి వైపు చొచ్చుకుపోయింది. మరో రెండు అడుగులు నీరు పెరిగి ఉంటే వేలేరు, సీతారామనగరం మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. సాయంత్రానికి ఇక్కడ వరద తగ్గుముఖం పట్టింది. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు ఉపసంహరించారు. మరలా రాత్రి నుంచి వరద ప్రవాహం పెరగొచ్చన్న వార్తల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర ప్రజలకు సూచించారు. ముందుగా గొమ్ముగూడెం గ్రామస్తులను పూర్తిస్థాయిలో తరలింపు కొనసాగింది. దాచారం పునరావాస శిబిరం వద్ద అధికారులు జనరేటర్లు, తాగునీటి సదుపాయాలను ఏర్పాటుచేశారు. ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం 40 మంది సభ్యులతో కూడిన ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని కుకునూరుకు పంపింది.



కుక్కునూరు: పునరావాస శిబిరాలకు తరలివెళుతున్న గొమ్ముగూడెం గ్రామస్తులు



కుక్కునూరు: యర్రబోరు-ముత్యాలంపాడు మధ్య రహదారిపై వరద

న్యూస్‌రీల్

162 మందికి 'నేతన్న నేస్తం'



చెక్కు అందిస్తున్న ఇన్‌చార్జి డీఆర్వో

ఏలూరు(మెట్రో): వైఎస్సార్ నేతన్న నేస్తం ఐదో విడత కింద జిల్లాలో 162 మంది చేనేత లబ్ధిదారుల ఖాతాల్లో రూ.38.88 లక్షలు జమ చేసినట్టు ఇన్‌చార్జి డీఆర్వో, ఏలూరు ఆర్డీఓ కె.పెంచెల కిషోర్ తెలిపారు. శుక్రవారం వెంకటగిరిలో సీఎం జగన్ నిర్వహించిన వైఎస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా వీక్షించిన అనంతరం ఇన్‌చార్జి డీఆర్వో కిషోర్ లబ్ధిదారులకు చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత మగ్గాల సామగ్రి ఆధునీకరణకు నేతన్న నేస్తం ద్వారా ఏటా రూ.24 వేలను లబ్ధిదారులకు అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలోని ఏలూరు నియోజకవర్గంలో 13 మందికి రూ.3.12 లక్షలు, కైకలూరు నియోజకవర్గంలో 148 మందికి రూ.35.52 లక్షలు, దెందులూరు నియోజకవర్గంలో ఒకరికి రూ.24 వేలను ఖాతాల్లో జమ చేశామన్నారు. చేనేత జౌళి శాఖ డెవలపమెంట్ ఆఫీసర్ బి.హనుమంతు పాల్గొన్నారు.

పట్టిసీమ ఎత్తిపోతల ట్రయల్‌రన్



ట్రయల్‌రన్ నిర్వహిస్తున్న దృశ్యం

పోలవరం రూరల్: పట్టిసీమ ఎత్తిపోతల పథకం ట్రయల్‌రన్ నిర్వహించారు. ఒక్కో మోటార్‌ను ఆన్ చేస్తూ వరద నీటిని కుడి కాలువలోకి శుక్రవారం విడుదల చేశారు. ట్రయిల్‌రన్ నిర్వహించి ఎత్తిపోతల పథకం నుంచి అవసరమైతే కృష్ణాకు నీటిని విడుదల చేసేందుకు సిద్ధం చేస్తున్నామని ఈఈ కె.ఏసుబాబు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీరు విడుదల చేస్తామన్నారు.

నేడు ప్రత్యేక లోక్ అదాలత్



మాట్లాడుతున్న లోక్ అదాలత్ చైర్‌పర్సన్ మేరీ గ్రేస్‌కుమారి, డీఎల్ఎస్ఏ ఇన్‌చార్జి

ఏలూరు (టూటౌన్): జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు శాశ్వత లోక్ అదాలత్ చైర్‌పర్సన్ ఎ.మేరీగ్రేస్ కుమారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కేకేవీ బుల్లికృష్ణ తెలిపారు. స్థానిక న్యాయసేవా సదన్ భవన్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వాహన ప్రమాద, భూ నష్టపరిహార క్లయిమ్‌లు పరిష్కరిస్తారన్నారు. ఏలూరులో మూడు, కొవ్వూరులో ఒక బెంచ్ ఏర్పాటుచేసినట్టు చెప్పారు. ఉమ్మడి జిల్లాలోని బీమా కంపెనీల అధికారులు, కక్షిదారులు, న్యాయవాదులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

రేపు పంచాంగకర్తల సమాఖ్య రాష్ట్ర సమావేశం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ పంచాంగకర్తల సమాఖ్య రాష్ట్ర సమావేశం ఆదివారం ఏలూరులో నిర్వహించనున్నట్లు నగరానికి చెందిన త్రిశక్తి జ్యోతిర్నిలయం ప్రతినిధి వి.భరద్వాజ్ సిద్ధాంతి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక హేలాపురి బ్రాహ్మణ కల్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం నిర్వహిస్తామని, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని, అన్నవరం దేవస్థానం ఈఓ ఎస్.చంద్రశేఖర్ ఆజాద్ హాజరవుతారని పేర్కొన్నారు. పలు సిద్ధాంతాల సమన్వయంపై చర్చిస్తారని తెలిపారు. అనంతరం పీసపాటి పాలశంకర వరప్రసాద్ సిద్ధాంతి (ఇరగవరం), హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానం ఆస్థాన సిద్ధాంతి కాశీభొట్ల వీరవెంకట నాగేశ్వర కృష్ణప్రసాద్ శాస్త్రి, పిడపర్తి పంచాంగకర్త పిడపర్తి వీరేశ్వర శాస్త్రిలను సత్కరిస్తారని పేర్కొన్నారు.

24న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

పెంటపాడు: ఇంటర్ ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈనెల 24న తాడేపల్లిగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నేరుగా ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు అడ్మిషన్లు ఇస్తున్నట్టు ప్రిన్సిపాల్ డి.ఫణీంద్రప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్ 94901 04336లో సంప్రదించాలని కోరారు.

మూడు రోజుల్లో ఇళ్ల పరిహారం



ఇళ్ల నష్టపరిహారంపై కలెక్టర్‌ను కలిసిన వైఎస్సార్ సీపీ నేతలు

వేలేరుపాడు: గతేడాది వచ్చిన గోదావరి వరదలకు గ్రామాల్లో పలు ఇళ్లు దెబ్బతిన్నాయని, ఇప్పటికీ నష్ట పరిహారం అందించలేదని వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నేతలు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం ఇక్కడకు వచ్చిన కలెక్టర్‌ను వారు కలిసి సమస్యలు తెలియజేశారు. మండలంలో ఏ గ్రామానికి కూడా స్ట్రక్చర్‌వాల్యూస్ (ఇంటి పరిహారం) ఇవ్వలేదని, ఈ విషయం అందరికీ తెలుసని వాపోయారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఇంకా వేలేరుపాడు మండలంలో వెయ్యి మంది బాధితులకు పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. కొంతమంది ఖాతాలు ఫెయిల్యూర్స్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ సరిచేసి మూడు రోజుల్లో ఇళ్ల పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ వల్లా దేవి, జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, సర్పంచ్ కట్టి ఉదయ్‌కిరణ్, ఎంపీటీసీ కొమ్మరాజు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్, నాయకులు కామినేని వెంకటేశ్వరావు, గుద్దేటి భాస్కర్,సచివాలయ మండల కన్వీనర్ కొలూరి సత్తిరాజు పాల్గొన్నారు.

● నేతన్నల హర్షం



రాష్ట్రంలోని చేనేత కార్మికులకు అండగా వరుసగా ఐదో ఏడాది వైఎస్సార్ నేతన్న నేస్తం సాయం అందించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. శుక్రవారం ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ చేనేత విభాగం నగర అధ్యక్షుడు కొల్లిపాక సురేష్‌బాబు ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆళ్ల నాని చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెర్సు చిరంజీవులు, కో-ఆప్షన్ సభ్యుడు మున్నుల జాన్ గురునాథ్, చేనేత కార్మికులు పాల్గొన్నారు. - ఏలూరు (టూటౌన్)

ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన



వేలేరుపాడులో ఆధునిక బోట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

వేలేరుపాడు: వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ముంపు ప్రాంతాలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి శుక్రవారం పరిశీలించారు. ముంపు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. మండలంలోని రేపాకగొమ్ము గ్రామస్తులు నివాసముంటున్న రాయికుంట ఆర్‌అండ్‌ఆర్ పునరావాస కాలనీలో వసతులను పరిశీలించారు. అక్కడ మంచినీటి హ్యాండ్ బోర్ పనులను పరిశీలించారు. త్వరితగతిన మంచినీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ముంపునకు గురైన దాచారం-కుక్కునూరు రహదారిని పరిశీలించారు. అనంతరం వేలేరుపాడు పోలీస్‌స్టేషన్ ఆవరణలో వరద బాధితుల కోసం తెప్పించిన అగ్నిమాపక కొత్త ఆధునిక బోట్లను పరిశీలించారు. జేసీ లావణ్యవేణి, నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అస్టెంట్ కలెక్టర్ అపూర్వభరత్, ఐటీడీఏ పీఓ సత్యనారాయణ,జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఝాన్సీ, డ్వామా పీడీ రాము పాల్గొన్నారు.

గోదావరి వరదపై అప్రమత్తం

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

వేలేరుపాడు: గోదావరి వరద భద్రాచలం వద్ద పెరుగుతున్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం వహిస్తే సహించమని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ హెచ్చరించారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం గోదావరి వరదపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. వరదల్లో ఏ ఒక్క ప్రాణానికీ హాని జరగకుండా చూడాలని ఆదేశించారు. దేశీయ బోట్లు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బోట్లు, ఫైర్ బోట్లు, గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు అందుబాటులో ఉంటూ పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. వేలేరుపాడు మండంలో కొయిదా, కట్కూరు, మరో 17 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయని, అక్కడి ప్రజలకు మూడు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు సిద్ధంగా ఉంచాలని సివిల్ సప్లయిస్ డీఎంను ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన గ్రామాల్లో కొవ్వొత్తులు, టార్చిలైట్లు పంపిణీ చేయాలని, జనరేటర్లు కూడా సిద్ధం చేయాలన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ నిలిచిపోకుండా చూడాలన్నారు. వరద ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలతోపాటు 21 రోజులకు సరిపడా మందులను అందుబాటులో ఉంచాలని డిప్యూటీ డీఎంహెచ్ఓను ఆదేశించారు. మూడు, నాలుగు నెలల్లో ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణులను ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వరద తగ్గిన తర్వాత గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు వంటివి చేపట్టాలన్నారు. బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ట్రాక్టర్‌లు, మినీ లారీలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎగువ ప్రాంతంలో వరద బాధితుల కోసం శాశ్వత పునరావాస షెడ్లు నిర్మించేందుకు స్థలాన్ని గుర్తించాలని సూచించారు. ఎస్పీ మేరీ ప్రశాంతి, జేసీ లావణ్యవేణి, నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఐటీడీఏ పీఓ సత్యనారాయణ, జెడ్పీ సీఈఓ రవికుమార్, డీపీఓ విశ్వనాథ్, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు, ఆర్డీఓ ఝాన్సీ, విద్యుత్ శాఖ డీఈ రాధాకృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజీవ్, తహసీల్దార్ చల్లన్నదొర, వేలేరుపాడు తహసీల్దార్ రమేష్, జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, ఎంపీపీ వల్లా దేవి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ట్రాక్టర్ కింద పడి యువకుడి మృతి



పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో సాయిరాం మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

యలమంచిలి: మొగల్తూరు మండలం పడమటి పాలెంకు చెందిన యల్లా సాయిరాం (18) శుక్రవారం పెనుమర్రులో ట్రాక్టర్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మరణించినట్లు ఎస్సై జాజుల నాగ ప్రసాద్ తెలిపారు. సాయిరాంతోపాటు మరికొందరు కార్మికులు మొగల్తూరు నుంచి ట్రాక్టర్‌లో బాడవ వచ్చి ఇటుక వేసుకున్నారు. అక్కడ నుంచి పెనుమర్రు వచ్చి కొంత ఇటుక రెండుచోట్ల దిగుమతి చేశారు. ఇంకా ఇటుక ఉండడంతో తిరుగు ప్రయాణమయ్యారు. ట్రక్కు ముందు భాగంలో కూర్చున్న సాయిరాం మంచి నీరు కావాలని పైకి లేచాడు. పగ్గం తగలడంతో కింద పడిపోయాడు. ట్రక్కు చక్రాలు సాయిరాం రెండు కాళ్ల మధ్య నుంచి వెళ్లాయి. పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. సాయిరాం తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



తిరుమలదేవిపేటలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారిని పార్టీ కండువాలతో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

టి.నరసాపురం: సంక్షేమ పథకాలు అర్హులందరికీ ప్రభుత్వం అందించడంతో ఆకర్షితులై తిరుమలదేవి పేటలో తోట లక్ష్మీనారాయణ (పీజే) సమక్షంలో 20 కుటుంబాలు శుక్రవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి స్థానిక రామాలయం వద్ద పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి, అఖండ మెజార్టీకి కృషి చేయాలని, పార్టీలోకి చేరిన వారికి సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. పార్టీలో చేరిన పీజే మాట్లాడుతూ ప్రభుత్వం కుల, మత, వర్గ భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వివరించారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనురాజు, సొసైటీ చైర్మన్ దాసరి రాంబాబు, వాసిరెడ్డి మధు, యర్రా గంగాధరరావు, దాకారపు సూరిబాబు, దేవరపల్లి ముత్తయ్య, రైల్వే బోర్డు మెంబర్ వంటి పల్లి వెంకటేశ్వరరావు, వంటి పల్లి సుబ్రహ్మణ్యం, దారబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

31లోగా మహిళా సంఘాలకు సొమ్ము చెల్లింపు

యూనియన్ బ్యాంక్ అధికారులతో ఎమ్మెల్యే చర్చలు



లిఖితపూర్వక హామీ వివరాలు మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

ఆగిరిపల్లి(నూజివీడు): మండలంలోని నర్సింగపాలెం, సగ్గూరు, తోటపల్లిలోని బిజినెస్ కరస్పాండెంట్‌లు (బీసీ) 68 స్వయం సహాయక సంఘాలకు చెందిన రూ.1.10 కోట్లను స్వాహా చేసిన సంఘటనలో సొమ్మును ఈనెల 31లోగా తిరిగి చెల్లిస్తామని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా(యూబీఐ) ఉన్నతాధికారులు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావుకు శుక్రవారం లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. ఆగిరిపల్లిలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకి నర్సింగపాలెం, సగ్గూరు, తోటపల్లిలో బీసీలను ఇంటిగ్రా మైక్రో సిస్టమ్ సంస్థ నియమించింది. వీరు డ్వాక్రా సంఘాలు చెల్లించిన పొదుపు సొమ్మును, లింకేజీ రుణాల సొమ్మును ఆయా సంఘాల బ్యాంకు ఖాతాలకు జమ చేయకుండా స్వాహా చేశారు. కూలి చేసుకొని జీవించే తమ సొమ్మును స్వాహా చేయడంతో పేదవర్గాలకు చెందిన మహిళలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ పరిస్థితుల్లో విషయం ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆగిరిపల్లిలోని యూబీఐ వద్దకు మహిళలతో వెళ్లి బ్యాంకు మేనేజర్ మిరియాల జగన్‌మోహన్‌రావుతో చర్చించారు. మహిళలకు సొమ్మును బ్యాంకు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈనెల 21కల్లా ఏ విషయం తెల్చాలని, లేని పక్షంలో మహిళలతో బ్యాంకు వద్ద ఆందోళన చేస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు.

డిప్యూటీ రీజనల్ హెడ్‌తో చర్చలు

ఆగిరిపల్లిలోని యూబీఐ వద్దకు డిప్యూటీ రీజనల్ హెడ్ బీ.హరీష్ రాగా, ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు దాదాపు 700 మహిళలకు సంబంధించిన డబ్బుల స్వాహాపై చర్చించారు. బ్యాంకు ఏర్పాటు చేసుకున్న బీసీలు స్వాహా చేసినందున ఆ సొమ్మును చెల్లించాల్సిన బాధ్యత బ్యాంకుదేనని స్పష్టం చేశారు. మూడేళ్లుగా ఈ స్వాహా పర్వం సాగుతుంటే బ్యాంకు అధికారులు ఎందుకు పట్టించుకోలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. రీజనల్ హెడ్ మాట్లాడుతూ ఈనెల 24న ఇంటిగ్రా సంస్థ, తమ ఆడిట్ సిబ్బంది జాయింట్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అనంతరం స్వాహా సొమ్మును సంబంధిత ఇంటిగ్రా సంస్థ నుంచి వసూలు చేసి ఇస్తామని, వారు ఇవ్వని పక్షంలో బ్యాంకు ఈనెల 31లోగా చెల్లిస్తుందని పేర్కొన్నారు. దీనిపై లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రతాప్ కోరగా, రీజనల్ హెడ్ లిఖితపూర్వకంగా అందజేశారు. దీనిపై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్‌గౌడ్, సీఐ ఆర్.అంకబాబు, తహసీల్దార్ ఉదయభాస్కర్, ఎస్‌ఐ నంబూరి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.



ద్వితీయ జ్ఞాపకార్థ కూటమి

మా భవిష్యత్తుకు బంగారు బాటలు చూపిన పవిత్రమూర్తి, మా ఉన్నతికి అనునిత్యం శ్రమించిన మహోన్నత వ్యక్తి శ్రీ గోడాల దేవిడ్ హోజుల్ కుమార్ గారు మా నుండి దూరమైన నేటికి రెండు సంవత్సరాల కాలం అయినను వారి మధురస్మృతులు మా మదిలో మెదులుతూనే ఉంటాయి. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ....

గోడాల దేవిడ్ హోజుల్ కుమార్, ఏలూరు

జననం :01-06-1952

మరణం: 22-07-2021

కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

సూర్య హాస్పటల్ స్టాఫ్, కొవ్వాక

ద్వితీయ జ్ఞాపకార్థ కూటమి : 22-07-2023 శనివారం ఏలూరులోని మా స్వగృహము నందు జరుపబడును.కావున తెలియచేయడమైనది.

చిన్నారి మృతిపై దుష్ప్రచారం

- ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు చికిత్స చేశారు
- డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఏవీఆర్ మోహన్

ఏలూరు టౌన్: భీమడోలు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో అంగలూరి చిన్నారి(4)కి పారిశుధ్య కార్మికులు వైద్యం చేశారంటూ సోషల్‌మీడియాలో చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఏలూరు జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి డాక్టర్ ఏవీఆర్ మోహన్ అన్నారు. భీమడోలు మండలం అర్జావారిగూడెంకు చెందిన చిన్నారి జ్వరంతో బాధపడుతుండగా మూడు రోజులు గ్రామంలోని ఆర్ఎంపీకి చూపించారు. జ్వర తీవ్రత పెరగడంతో భీమడోలు సీహెచ్‌సీకి ఈనెల 19న మధ్యాహ్నం 12.30గంటలకు తీసుకువచ్చారని తెలిపారు. చిన్న పిల్లల వైద్యుడు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేయించగా నెగిటివ్ వచ్చిందని తెలిపారు. అదేరోజు సాయంత్రం వరకూ చిన్నారి ఆరోగ్యం స్థిరంగా ఉండగా రాత్రి 7.30 గంటలకు కడుపునొప్పి వస్తుందని చెబుతూ చిన్నారి స్పృహ కోల్పోయింది. వెంటనే డ్యూటీలో ఉన్న డాక్టర్ అశ్విని చికిత్స ప్రారంభించి, చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ అల్బర్ట్‌కు సమాచారం అందించారు. చిన్నారిని రక్షించేందుకు ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు, సిబ్బంది ప్రయత్నం చేశారు. బాలిక ఆరోగ్యస్థితి క్షీణించటంతో భీమడోలు సీహెచ్‌సీలోనే రాత్రి 8.20 గంటలకు మరణించిందని తెలిపారు. హాస్పిటల్‌లో పారిశుధ్య కార్మికులు వైద్యం చేసే అవకాశం లేదని మోహన్ స్పష్టం చేశారు. భీమడోలు సీహెచ్‌సీలో మంచి వైద్యం అందుబాటులోకి ఉందని.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బాలిక మృతదేహాన్ని ఏలూరు జీజీహెచ్‌లో పోస్టుమార్టం నిమిత్తం తరలించారని తెలిపారు. ఏలూరు జీజీహెచ్‌లో పోస్టుమార్టం అనంతరం హిస్టోపాథాలజీ, కెమికల్ ఎనాలసిస్ రిపోర్ట్స్‌కు రీజనల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారని చెప్పారు. అసత్య ప్రచారాలతో డాక్టర్లు, వైద్య సిబ్బంది మానసిక, నైతిక స్థైర్యం దెబ్బతింటుందని, ఇలాంటి అసత్య, ప్రచారాలను తిప్పికొట్టాలని డాక్టర్ మోహన్ విజ్ఞప్తి చేశారు.

● గడపగడపకు సంక్షేమం



చింతలపూడి : పట్టణంలో వృద్ధురాలికి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా



ఉంగుటూరు : నారాయణపురంలో గడపగడపకు మన పభుత్వంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

భారతీయ స్టేట్ బ్యాంక్ | రీజనల్ ఆఫీస్, తాడేపల్లిగూడెం

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది బంగారు ఆభరణములపై ఋణములు పొంది తిరిగి సకాలములో చెల్లించనందున ఈ క్రింద తెలియపరచిన బంగారు ఆభరణములను భారతీయ స్టేట్ బ్యాంక్, దిగువ తెలిపిన బ్రాంచీల నందు తేది.27-07-2023, గురువారం మధ్యాహ్నం 12 గం.లకు వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

క్ర. సం.	ఖాతా నెంబర్	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారు గ్రాంలలో	బకాయి రూ.లలో
వేలం జరుగు ప్రదేశం : భారతీయ స్టేట్ బ్యాంక్, అత్తిలి బ్రాంచ్				
1	39651990521	దొంగ రామసత్య శ్రీనివాస్, కళ్లంపూడి, ఏలూరు, ఏలూరు జిల్లా	16.98	67,076/-
వేలం జరుగు ప్రదేశం : భారతీయ స్టేట్ బ్యాంక్, గణపవరం బ్రాంచ్				
1	41885836316	వెల్లా సత్యనారాయణ, దాసమిల్లి, నిడమర్రు మండలం, ప.గో.జిల్లా	54.98	2,27,000/-
వేలం జరుగు ప్రదేశం : భారతీయ స్టేట్ బ్యాంక్, ఇరగవరం బ్రాంచ్				
1	39575263569	మొకమాటి కుసుమ, భర్త : సత్యనారాయణ, అర్జునుడుపాలెం, ఇరగవరం మం., ప.గో.జిల్లా	44.98	1,93,767/-
2	39621318689	యెలిశెట్టి సాయిమురళి, తండ్రి సూర్యప్రకాశ రావు, ఎఫ్.నెం.205, శ్రీనివాస టవర్స్, మెయిన్ స్ట్రీట్, తణుకు, ప.గో.జిల్లా	245.96	11,11,239/-
వేలం జరుగు ప్రదేశం : భారతీయ స్టేట్ బ్యాంక్, యస్.యమ్.ఇ. బ్రాంచ్, తాడేపల్లిగూడెం				
1	41763664720	పొదిపిరెడ్డి వెంకటేశ్వర రావు, బాలనగర్ వీధి చర్చి ఎదురుగా, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా	45.99	1,75,000/-
2	41658532589		102.97	3,65,000/-
3	41606923200		131.96	4,60,200/-
వేలం జరుగు ప్రదేశం : భారతీయ స్టేట్ బ్యాంక్, తణుకు రోడ్ బ్రాంచ్, అత్తిలి				
1	39497129247	పైల్ల శివ వెంకటప్రసాద్, సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ రోడ్, అత్తిలి, ప.గో.జిల్లా	98.49	3,85,538/-
వేలం జరుగు ప్రదేశం : భారతీయ స్టేట్ బ్యాంక్, ఉండి రోడ్ బ్రాంచ్, గణపవరం				
1	39575309764	వెల్లా బాల గంగాధర్, వెల్లా వారి వీధి, దాసమిల్లి, నిడమర్రు, ప.గో.జిల్లా	68.67	2,78,022/-
వేలం జరుగు ప్రదేశం : భారతీయ స్టేట్ బ్యాంక్, వేల్పూరు బ్రాంచ్				
1	39649471055	కనిపే సుమలత, భర్త : అంజనేయులు, నెం.1-33, హరిజనపేట, వేల్పూరు, ప.గో.జిల్లా-534222	10.98	38,385/-

షరతులు-నిబంధనలు : 1) వేలం నందు పాల్గొనదలచినవారు రూ.5,000/- ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. 3) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకువారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ, బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 5) ఈ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 6) అప్పు వసూలు నోటీసులు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలంపు తేదీలోగా సొమ్ము చెల్లించవచ్చును.

తేది : 21.07.2023 సం/-రీజనల్ మేనేజర్, తాడేపల్లిగూడెం

శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయము

నౌడూరు (గ్రా), పీరవాసరం (మం), పశ్చిమ గోదావరి జిల్లా.

e-Procurement Tender - 2

NIT NO.P1/COE/1550/2022-23, Dt:20.01.2023

దేవాలయ పునర్నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు : కార్యనిర్వహణాధికారి

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ కోరుకొండ సైనిక్ స్కూల్ - నవోదయ ఎంట్రన్స్ కోచింగ్‌కై ప్రతి రోజూ ఉ.10. గం./ మ.2 గం. లకు అడ్మిషన్ టెస్ట్ నాగార్జున అకాడమి, ఏలూరు సంప్రదించండి: 92466 62706, 95025 19564 [P-1167089]

■ ఇంటర్ ఫెయిలయ్యారా ! చింతించవద్దు - Join Inter One Sitting. Govt. Recognised Board. Exams : October - 2023. (C) Vijayawada : 89774 25849, 91333 40140 [V- 2030]

Real Estate

అద్దెకు ఇవ్వబడును

■ ఏలూరు 1 టౌన్, మెయిన్ బజార్,వైట్ జ్యూయలరీ ఎదురు సందులో YMHA హాలు వెనుక, గ్రౌండ్ ఫ్లోర్ 1800 చ॥అ॥, 2వ ఫ్లోర్ 1200 చ॥అ॥ గల (పాత సిండికేట్ బ్యాంక్ బిల్డింగ్) బ్యాంకులకు, ఏజెన్సీలకు, ప్రయివేట్ ఆఫీసులకు,గోడౌన్ ఆఫీసులకు,అద్దెకు కలదు. సం.ప్ర.99481 80130,95333 99988 [P-1167176]

FLAT FOR SALE

■ శ్రీ సాయితేజ రెసిడెన్సీ నందు 3 BHK (1650 చ॥అ॥) తూర్పుఫేస్ ఫ్లాట్స్ ఏలూరు సత్రంపాడు పంచాయితీ ఆఫీసు ఎదురుగా గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. 43 లక్షలు మాత్రమే. సంప్ర. ✆ 92464 11088 [B-318]

■ *** కాకినాడలో మెగా గేటెడ్ కమ్యూనిటీలో Sft. 3,800/-లుకే 1,2,3,4 BHK Flats. 80% బ్యాంక్‌లోన్. ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 95152 55355; 99484 68074 [R-1199301]

Services

GOLD FINANCE

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6002]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2367]

BUSINESS OFFER

■ S.Foundationకు పెట్టీకిప్రాతినిధ్యంవహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కనీస అర్హతను కల్గి మంచి నైపుణ్యం కల్గిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును.9045058168. [T-1191473]

క్రికెట్ గురించి తాజా సమాచారానికి, లాగిన్ అవ్వండి www.sakshi.com సాక్షి స్పోర్ట్స్

Wanted

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 9676414393. [M-1221463]

■ అమ్మా ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ నర్సింగ్ సర్వీసెస్ : వృద్ధులను, పేషెంట్లను వారి ఇంటి వద్దనే ఉంటూ పనిచేయుటకు నర్సులు, ఆయాలు M/F కావలెను. జీతం : 20 వేల వరకు ✆ 73068 99899 [B-340]

■ స్టార్ హోమ్‌కేర్ HYD వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్, ఇంటి / వంట పనికి స్త్రీ/పు కావలెను. జీతం : 16,000/- టూ 30,000/- రూ+భో ఉచితం. ఫోన్ : 94904 82881, 94904 62881 [V-794678]

■ గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీ నందు గొప్ప అవకాశం. పార్ట్ / ఫుల్ టైం వర్క్ చేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన. నిరుద్యోగులు, గృహిణులు 18+ అందరూ అర్హులే. సంప్ర : 99123 13348 [V- 797244]

■ కన్సల్టెన్సీ కాదు. VIPఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికిM/Fఆయా,నర్సులు,వంట చేయువారు ,RMP& డాక్టర్స్ కావలెను. జీ:12000-35000/-, ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 7995365999 [HA-422]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి+ భోజనం. జీతం: 18K ఏజెంట్ కమీషన్. 3K. Ph: 9848571888 [HA-424]

■ ఈశ్వర హోమ్ హెల్త్‌కేర్‌లో పని చేయుటకు అనుభవం గల నర్సులు (ANM/GSM/B.Sc) & కేర్‌టేకర్స్ కావలెను. జీతం + PF + ఉచిత హాస్టల్. సంప్ర: 73373 13349, 73373 13323 [B-344]

■ జంగారెడ్డిగూడెం లోని శ్రీరామచంద్ర అగ్రి & మిల్క్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ లో పనిచేయుటకు హోటల్ మేనేజ్‌మెంట్ లేదా ఫుడ్ టెక్నాలజీ చేసిన అభ్యర్థులు కావలెను. మరియు మిల్క్ ప్రొడక్ట్స్ చేయుటకు వంట మేస్త్రీ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి: 93903 57999, 78880 29083 [P-1233112]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందిం చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మణిపూర్ ఘటన బాధ్యులను ఉరితీయాలి



ఏలూరులో నిరసన వ్యక్తం చేస్తున్న రైతుకూలీ సంఘం నాయకులు

ఏలూరు (టూటౌన్): మణిపూర్‌లో ఇద్దరు గిరిజన యువతుల్ని నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారం సంఘటనను ఖండిస్తూ రైతు కూలీ సంఘం(ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ మణిపూర్‌లో హింసకు బీజేపీ మతతత్వ రాజకీయాలే ప్రధాన కారణమని విమర్శించారు. ఈ ఘటన బాధ్యుల్ని ఉరితీయాలని, తక్షణమే మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పప్పు ధాన్యాల సీజ్



జంగారెడ్డిగూడెం: పట్టణంలోని దేవీ మల్లికార్జున దాల్ అండ్ ఫ్లోర్ మిల్‌లో శుక్రవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వివిధ రకాల పప్పు ధాన్యాలు సీజ్‌చేశారు. విజిలెన్స్ సీఐ యుజే విల్సన్ తెలిపిన వివరాల ప్రకారం మిల్లులో మినుములు, పెసలు, కందులు రైతుల వద్ద కొనుగోలుచేసి వాటిని మర ఆడించి అమ్ముతుంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు కేంద్ర ప్రభుత్వ వెబ్‌పోర్టల్‌లో అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించి వివరాలు పొందుపర్చడం లేదని, స్టాక్ రిజిస్టర్‌లు నమోదు చేయడం లేదని వెల్లడించారు. అక్కడ కొనుగోలు చేసిన పప్పుధాన్యాలకు, అమ్మిన పప్పు ధాన్యాలకు సరైన లెక్కలు లేవని చెప్పారు. దీంతో రూ. 1,79,550 విలువ గల పప్పు ధాన్యాలను సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

దొంగల ముఠాలు వస్తున్నాయ్ జాగ్రత్త!

పెదవేగి: గ్రామాల్లో పగలు రెక్కీ నిర్వహించి, రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడే ముఠాలు సంచరిస్తున్నాయని, జాగ్రత్తగా ఉండాలని పెదవేగి ఎస్‌ఐ ఎం.లక్ష్మణ్ ప్రజలను హెచ్చరించారు. చుట్టుపక్కల మండలాల్లో ఈ తరహా దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వస్తువులు విక్రయించే వారిలా తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్లు, వృద్ధులు, ఒంటరిగా నివసించేవారినే లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు కనిపిస్తే మహిళా సంరక్షణ కార్యదర్శులు, పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని చెప్పారు.

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

ఏలూరు (టూటౌన్) : చెల్లని చెక్ కేసులో ముద్దాయికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.2.10 లక్షల జరిమానా విధిస్తూ ఏలూరు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాసుదేవ్ శుక్రవారం తీర్పు వెలువరించారు. జిల్లా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ క్యాంపు కార్యాలయంలో క్లర్క్‌గా పనిచేస్తున్న లంకా కిషోర్, ఏలూరుకు చెందిన టి.శ్రీనివాసరావు నుంచి డబ్బులు అప్పుగా తీసుకున్నారు. తిరిగి చెల్లించే క్రమంలో ఇచ్చిన చెక్కు బౌన్స్ అవ్వడంతో బాధితుడు కోర్టును ఆశ్రయించాడు. దీనిపై విచారణ జరిపిన జడ్జి శుక్రవారం తుది తీర్పును వెలువరించారు.

BEFORE THE HONORABLE DEBTS RECOVERY TRIBUNAL

Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A.No. 781/2023

Summons under sub section (4) of Section 19 of Act r/w sub-rule (2A) of rule 5 of Debt Recovery Tribunal (procedure) Rules

Between:

Union Bank of India, Main Branch, 1st Floor, Chambers of Commerce Building, Tadepalligudem, West Godavari district AP-534101 ..**Applicant Bank**

And

Mr Rudraraju Ramakrishna Varma, S/o Sri Rudraraju Satyanarayana Raju, D No 2-71/1, Rajula Street, MOGALLU Village, Ganapavaram Mandal, R S Tadepalligudem, West Godavari district, AP-534102 &other ..Defendants

NOTICE TO

Defendant No 1

Mr Rudraraju Ramakrishna Varma, S/o Sri Rudraraju Satyanarayana Raju, D No 2-71/1, Rajula Street, MOGALLU Village; Ganapavaram Mandal, R S Tadepalligudem, West Godavari district, AP-534102

Defendant No. 2:

Mr Gadiraju Varada Subbaraju, S/o Mr Gadiraju Ramakrishna Raju, H No 13-182, Housing Board Colony, PENTAPADU village and mandal, R S Tadepalligudem, West Godavari district, AP-534102

Also @ Mr Gadiraju Varada Subbaraju, S/o Mr Gadiraju Ramakrishna Raju, Vatturu Village, Pedapadu Mandal, West Godavari district AP-534007.

SUMMONS FOR PUBLICATION IN NEWSPAPER

Whereas,OA No.781/2023 was listed before the Honorable Presiding Officer / Registrar on **14.08.2023.** Whereas this Honorable Tribunal is pleased to issue summons / notice on the said application under section 19 (4) of the Act, (O A) filed against you for recovery of debts of Rs.1,39,98,627.03 Ps (application along with copies of documents etc annexed) In accordance with sub section 4 of section 19 of the Act, you, the defendants are directed as under :-

i) To show-cause within 30 days on the service of summons as to why relief prayed for should not be granted;

ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial 3A of the original application'.

iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under senior no 3 A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;\

iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course business any of the assets over which the security interest is created and / or other assets and properties specified or disclosed under senior no 3 A of the original application without the prior approval of the Tribunal:

v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Lank or financial institution holding security interest over such assets

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presding Officer/ Registrar **14th August, 2023 at 10.30 am** failing the application shall be heatd and decided in your absence.

Give under my hand and seal of this Tribunal on this the 04th of July 2023

Signature of the Officer
Authorised to issue Summons

इंडियन बैंक Indian Bank **ఇండియన్ బ్యాంక్** | జోనల్ ఆఫీస్ రాజమండ్రి

డోర్ నెం.79-3-7, 3వ అంతస్తు, ఆర్‌టీసి కాంప్లెక్స్ (క్రోమా బిల్డింగ్), ఆర్‌కె ప్లాజా, రిలయన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆం.ప్ర.533101. ఫోన్ నెం.: 0883-2439988 / 2477488, ఈ-మెయిల్ ఐడి : ZORAJAHMUNDRY@indianbank.co.in

అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదువదగు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా/నిర్మాణాత్మకంగా/లాంఛనముగా (ఏది వర్తించునో అది) స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయిలు (**తేది.19-07-2023 నాటికి**) రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.23-08-2023** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

పాలకొల్లు బ్రాంచ్, పాలకొల్లు

1 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1. మెస్సర్స్ సత్య శ్రీ సూపర్ మార్కెట్, పార్టనర్‌షిప్ ఫరం, కరుమూరి వారి వీధి, పాలకొల్లు-534260. 2. శ్రీ పి.వి.వి. సత్యనారాయణ (మేనేజింగ్ పార్టనర్ : మెస్సర్స్ సత్య శ్రీ సూపర్ మార్కెట్, పాలకొల్లు), తండ్రి : సదాశివుడు, డి.నెం.45-2-21, పిఎల్‌కె స్కూల్ దగ్గర, పాలకొల్లు - 534260). 3. శ్రీ వీరవల్లి మురళీకృష్ణ, (పార్టనర్ : మెస్సర్స్ సత్య శ్రీ సూపర్ మార్కెట్, పాలకొల్లు), తండ్రి : శ్రీ రామమూర్తి, కేరాఫ్ : పెచ్చెట్టి ఆదినారాయణ, చైతన్య గోదావరి బ్యాంక్ దగ్గర, మేడపాడు-534268, ఎలమంచిలి మండలం (పాత చిరునామా : డి.నెం.8-52, పంపన వారి వీధి, పెనుగొండ), తనఖాదారు & హామీదారు : 4. శ్రీమతి కోట జ్యోతి, భర్త : శ్రీ కె.వీర్రాజు, డి.నెం.3ఎ-5-19/2, శ్రీకృష్ణ నగర్, గూడ్సు షెడ్డు రోడ్డు, పాలకొల్లు-534260.

తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.72,51,776.17 & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.

స్థిరాస్తుల వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మున్సిపాలిటీ, టి.యస్.నెం.147/1, డి.నెం.3ఎ-5-19/2, వార్డు నెం.28 లోని 147.91 చ.గ.లు విస్తీర్ణంలోని 1266.92 చ.అ.లు ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్‌లతో గల రెసిడెన్షియల్ భూమి & భవనము శ్రీమతి కోట జ్యోతి గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.62,06,000/- ధరావత్తు మొత్తం : రూ.6,21,000/- ఆస్తి ఐడి నెం. : IDIB065151513281

ఏలూరు బ్రాంచ్, ఏలూరు

2 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : మెస్సర్స్ మెట్రో ఫుట్ ప్రింట్స్, 1. ప్రొప్రయిటర్ : శ్రీ దొంతంశెట్టి శివసాయినాథ్, తండ్రి : శ్రీ బదరి నారాయణ (లేటు), డి.నెం.22బి-2-29/బి, బెండపూడి వీధి, ఆర్‌ఆర్‌పేట, జ్యూట్ ఫ్యాక్టరీ వెనుక, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534002. 2. హామీదారులు : శ్రీమతి డి.భద్రావతి, శ్రీ బదరి నారాయణ (లేటు) గారి భార్య మరియు చట్టరీత్యా వారసురాలు, డి.నెం.3డి-9-11/2, పడమర వీధి, బండ్ల ఖర్ఖానా దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001. 3. శ్రీ డి.యస్.విశ్వనాథ్, శ్రీ బదరి నారాయణ (లేటు) గారి కుమారుడు మరియు చట్టరీత్యా వారసులు, డి.నెం.3డి-9-11/2, పడమర వీధి, బండ్ల ఖర్ఖానా దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001.

తేది.19-07-2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.38,40,504.00 & భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.

స్థిరాస్తుల వివరములు : ఏలూరు, పడమర వీధి, డివిజన్ 18, డోర్ నెం.3డి-5-55, టి.యస్.నెం.1075 & 1081 లోని 88.46 చ.గ.లు విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ & సెకండ్ ఫ్లోర్ లతో గల రెసిడెన్షియల్ బిల్డింగ్.

రిజర్వు ధర : రూ.33,43,000/- ధరావత్తు మొత్తం : రూ.3,34,000/- ఆస్తి ఐడి నెం. : IDIB009541717321

* పైన తెలిపిన అన్ని ఆస్తులకు వర్తించును.

* ఆస్తి/లు పై ఋణభారములు ఏవైనా ఉన్నచో : లేవు

బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- లు గా నిర్ణయించడమైనది.

ఇ-వేలం తేది & సమయం : 23-08-2023, ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC Ltd** వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహా ఇవ్వడమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెంబర్ 033-23400020/23400021/23400022 మరియు సర్వీస్ ప్రొవైడర్స్ వద్ద లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి. **MSTC Ltd** తో రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** ను మరియు **EMD** స్టేటస్ కోసం **ibapifin@mstcecommerce.com**ను సంప్రదించవచ్చును.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in** ను సందర్శించగలరు. ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్. 18001025026 మరియు 011-41106131 ను సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

తేది : 21.07.2023
ప్రదేశం : రాజమండ్రి

సం/- అధీకృత అధికారి